WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

13-12-2024





## ఆదర్శవంతంగా నమునా ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి

ఆదర్శవంతంగా నమూనా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కూసుమంచి మండలం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించేందుకు గల అవకాశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.







# రోడ్లను ఆక్రమిస్తుంటే ఏంచేస్తున్నారు

## ట్రాఫిక్ సమస్యలపై దృష్టి పెట్టండి

- కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలి
- పారిశుధ్య సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి
- బీమంచి నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- బీవర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల . నాగేశ్వరరావు.



“

రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంపుల నిర్మాణం జరుగుతుంటే సిబ్బంది సైలెంట్ గా ఉండటం ఏంటని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్నించారు. రోడ్లను ఆక్రమించి నిర్మాణం జరిగే ర్యాంపులను వెంటనే తొలగించాలని , నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఖమ్మం, డిసెంబర్ 12, మహా

## దరఖాస్తులన్నీ అధ్యయనం చేస్తాం

- బహిరంగ విచారణలో 450 మంది దరఖాస్తు
- చదువుతోని సమాజంలో ఉన్నత స్థానం
- రాష్ట్ర ఎస్సి ఏక సభ్య కమీషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్
- తల్లంపాడులో ఎస్సీ కాలనీ సందర్శన




## చరిత్ర కోల్పోతున్న దొంతికుంట చెరువు

అశ్వారావుపేట, డిసెంబర్ 12, మహా: అశ్వారావుపేట పట్టణ ప్రజల హృదయస్థానంగా వెలుగొందిన దొంతికుంట చెరువు నీటి అవసరాలను తీర్చిన ప్రధాన జలవనరుగా ఒకప్పుడు గుర్తింపు పొందింది. తాగునీరు, సాగు అవసరాలకు అనువైన ఈ చెరువు పచ్చటి వ్యవసాయానికి ప్రాణం పోశేది. కానీ ప్రస్తుతం దొంతికుంట చెరువు బఫర్‌జోన్‌లో యథేచ్ఛగా నిర్మాణాలు జరిగిపోతున్నాయి. ఆక్రమణల వల్ల పర్యావరణానికి, ప్రజల జీవనానికి తీరని నష్టం జరుగుతోంది.





# ఆరోగ్యాన్ని మనమే సంరక్షించుకోవాలి

## డ్రైవర్లకు యోగా తరగతుల నిర్వహణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, డిసెంబర్ 12, మహా:** మన ఆరోగ్యాన్ని మనమే సంరక్షించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయం ఆవరణలో ఆటో డ్రైవర్లకు జరుగుతున్న ప్రత్యేక హెల్త్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ఒత్తిడి తగ్గించుకునేందుకు ఒక బ్యాచ్ యోగా తరగతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, జనవరి లోపు వారానికి 3 యోగా క్లాస్ లు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యోగా తరగతులలో నేర్చుకున్న అంశాలను ఆటో డ్రైవర్లు రెగ్యులర్ గా ఫాలో కావాలని అన్నారు. ఆటో రిక్షా కార్మికులకు ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా 2 రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, నగరంలో శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రం, నయా బజార్ హై స్కూల్ గ్రౌండ్, స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో వైద్య శిబిరాలు జరుగుతున్నాయని, ఆటో కార్మికులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వైద్య శిబిరాలలో ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉన్నందున, అవసరమైన వారికి చికిత్స చేయడం జరుగుతుందని అన్నారు. ఆటో డ్రైవర్లు మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. ప్రత్యేక వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, కంటి పరీక్ష, ల్యాబ్, ఫార్మసీ, తదితర పరీక్షలు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతంగా నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి



**పాలేరు, డిసెంబర్ 12:మహా:** ఆదర్శవంతంగా నమూనా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కూసుమంచి మండలం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించేందుకు గల అవకాశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మించేందుకు మంచి స్థలం ఉండాలని అన్నారు. ప్రజలు వచ్చి ఇక్కడ నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని అన్నారు. మేస్త్రీలకు అవసరమైన శిక్షణ కూడా ఇదే ప్రాంతంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మోడల్ హౌస్ సంబంధించిన ఫ్లెక్సీలు ఇంటి శంకుస్థాపన బోర్డు పక్కనే ఏర్పాటు చేయాలని అన్నారు. లబ్దిదారుల ఎంపిక జరుగుతున్నదని, మరో నెల రోజుల తరువాత ఇండ్ల గ్రౌండింగ్ జరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ నరసింహా రావు, స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, ఇన్చార్జి తహసిల్దారు డి. కరుణశ్రీ, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్యసాధనకు విద్యార్థులు నిర్విరామంగా కృషి చేయాలి

నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు నిర్విరామంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం నయా బజార్ జూనియర్ కళాశాల కాంప్లెక్స్ లో రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు అందించిన వరద సహాయక కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మున్నేరు వరదల్లో సర్వసం కోల్పోయిన విద్యా సంస్థలకు 3 లక్షల 87 వేల 600 రూపాయలతో చేసిన ప్రహరీ గోడల నిర్మాణం, మరుగుదొడ్ల మరమ్మత్తులు, ల్యాబ్ నెలకొల్పుట, కోల్పోయిన ఫర్నిచర్ తిరిగి ఆయా సంస్థలకు అందించుట, వంట సామాన్లు, డ్యూయల్ డెస్క్ లు అందించుట వంటి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, రోటరీ క్లబ్ గవర్నర్ కే. శరత్ చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో 20 ఫీట్ల వరద వస్తే ఈ సంవత్సరం 40 ఫీట్ల వరద వచ్చిందని, ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో వాలంటీర్ లు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, స్వచ్ఛందంగా వచ్చి పని చేశారని అన్నారు. ఖమ్మం జిల్లాలో పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.





Follow: @ANNTELUGU
13-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతానికి పిలుపు



**వైరా, డిసెంబరు 12, మహా:** వైరా మండలం కొండకొడిమలో పివైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం, ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీ అరికట్టాలనే అంశాలపై గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. సీపీఎం–ఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కె. అర్జున్ రావు మాట్లాడుతూ హాస్పిటల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలు, అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రుల అధిక ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, మెడికల్ మాఫియాను అరికట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మోదుగు సంతోష్, మణి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ అత్తరుకు వినతి



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 12, మహా :** సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మాదిగ, ఉప కులాలకు ఎస్సీ వర్గీకరణ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అత్తరు కు ఖమ్మం రూరల్ మండలానికి చెందిన ఖమ్మం ఉమ్మడి జిల్లా బేడ బుడగ జంగం, ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు వంగూరి ఆనందరావు, ఖమ్మం జిల్లా బేడ బుడగ జంగాల వ్యవస్థాపకులు కళ్లెం సీతయ్య, జంగంచర్ల కోటయ్య, నాయకులు గంధం గణేష్, బయలుపాటి రవి ,గంజాయి చిన్న, ముత్తయ్య ,కృష్ణ, చంద్రకళ ,కళ్లెం వెంకటమ్మ, కుమారి పాల్గొన్నారు.

# ఉగాది నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం, డిసెంబర్ 12:మహా:** ఉగాది నాటికి చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నర్తకి థియేటర్ రోడ్డులోని డివిజన్ 32, 36 లో రైల్వే నిధులు 3 కోట్ల 3 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, కాలువలు, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పైప్ లైన్ నిర్మాణ పనులలో నాణ్యమైన సామాగ్రి వినియోగించాలని అన్నారు. డ్రెయిన్ లైన్ నేరుగా ఉండాలని, ఇక్కడ వేసే సిసి రోడ్లు పది కాలాల పాటు ఉండాలని మంత్రి ఆదేశించారు. పోల్ షిఫ్టింగ్, లైటింగ్ పూర్తయిన తరువాత సిసి రోడ్లు, డ్రెయిన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని



మంత్రి సూచించారు. పనులను 3 నెలలో పూర్తి చేయడమే లక్ష్యంగా కాంట్రాక్టర్ కు పనులు అప్పగించాలని, ఉగాది నాటికి వచ్చి చూస్తే పనులు పూర్తయి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ఐఎంఎల్ఏ అభ్యంతరాల అందజేత

**ఖమ్మం సిటీ, డిసెంబర్ 12, మహా:** ఎస్సీ వర్గీకరణపై అభ్యంతరాలు, సూచనలు ఖమ్మం కలెక్టరేట్‌లో గురువారం ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ తరపున న్యాయవాది పంబా నాగేశ్వరరావు, రెంటాల ఆనంద్, మద్రి ప్రకాష్, పిడతల రామ్మూర్తి, పల్లా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎస్సీ వర్గీకరణ అంశంపై తమ అభ్యంతరాలను సవివరంగా సమర్పించి, న్యాయపరమైన ఆలోచనలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.



# రోడ్లను ఆక్రమిస్తుంటే ఏంచేస్తున్నారు

## ట్రాఫిక్ సమస్యలపై దృష్టి పెట్టండి

### మునిసిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, డిసెంబర్ 12, మహా:** రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంపుల నిర్మాణం జరుగుతుంటే సిబ్బంది సైలెంట్ గా ఉండటం ఏంటని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్నించారు. రోడ్లను ఆక్రమించి నిర్మాణం జరిగే ర్యాంపులను వెంటనే తొలగించాలని , నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్స్, వైన్ షాపుల ముందు వాహనాల పార్కింగ్ విపరీతంగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని తక్షణమే పరిష్కరించాలని అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పోరేషన్ లో విలీనమైన పంచాయతీలలో కార్మికుల కొరత, త్రాగు నీటి సమస్యలు, ఫాగింగ్ యంత్రాలు, పనిముట్లు లేవని క్షేత్ర స్థాయి నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మొదటి ప్రాధాన్యతగా పనిముట్లు, ఫాగింగ్ యంత్రాలు కొత్తవి కొనుగోలు చేసి సంబంధిత విలీన ప్రాంతాలకు సరఫరా చేయాలని మంత్రి అన్నారు. ప్రతి డివిజన్ కు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ లు తయారు చేసి సంబంధిత డివిజన్ ఇంజనీర్ అధికారులు, డివిజన్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు ఉండేలా చూడాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది కొరత ఉందని, అటెండెన్స్ తప్పుగా నమోదు అవుతుందని, నీటి లీకేజీ సమస్యలు వేగంగా పరిష్కారం కావడం లేదని మంత్రి అన్నారు. నగరంలో విద్యుత్ కనెక్షన్లు సంబంధించి దరఖాస్తులు వెంటనే డిస్పోజ్ చేయాలని, అనర్హత ఉంటే వెంటనే ఆ దరఖాస్తుదారు లకు తెలియజేయాలని అన్నారు. పార్కు, జంక్షన్ ల నిర్వహణ సరిగ్గా లేదని, దీనిని మరింత మెరుగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని మంత్రి అన్నారు. .ప్రైవేట్ స్థలాల్లో ఫెన్సింగ్ వేసుకోవాలని, అక్కడ చెత్త చేరడానికి వీలు లేదని, రెండు, మూడు సార్లు నోటిసు ఇచ్చిన తరువాత కూడా యాజమాన్యల నుంచి స్పందన రాకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో ప్రభుత్వ సంస్థల్లో ముందస్తుగా ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా ఇంకుడు గుంతల నిర్మాణం జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. రాబోయే వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలని, దీని కోసం ధంసలాపురం ఫ్లై ఓవర్ తో సహా పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్ కార్పోరేటర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులన్నీ అధ్యయనం చేస్తాం

## బహిరంగ విచారణలో 450 దరఖాస్తుల స్వీకరణ

- తల్లంపాడులో ఎస్సీ కాలనీ పరిశీలన
- చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం కలుగుతుంది
- రాష్ట్ర ఎస్సి ఏక సభ్య కమీషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్

**ఖమ్మం, డిసెంబర్ 12, మహా:** షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు. పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు, వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను కమీషన్ కు సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు అన్నింటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా సమర్పించాలని కోరారు. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సి సంక్షేమ అధికారులు కె. సత్యనారాయణ, అనసూయ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సి కార్పొరేషన్ ఇడిలు నవీన్ బాబు, ఉపేందర్ రావు, రాష్ట్ర కార్యాలయం సూపరింటిండెంట్ సజ్జన్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





అనంతరం చైర్మన్ ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలోని ఎస్సి కాలనీ ని సందర్శించి, అక్కడి ప్రజల స్థితిగతులను పరిశీలించారు. ఉపాధికి చేపడుతున్న పనుల గురించి, ప్రభుత్వం నుండి పొందుతున్న సహాయం గురించి, పిల్లల చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని, చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం కలుగుతుందని చైర్మన్ తెలిపారు.

ఇదివరకు రంగారెడ్డి, నల్గొండ తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు హైదరాబాద్ లో నేరుగా కమిషన్ కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని అన్నారు. షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నిర్వహించిన బహిరంగ విచారణలో 450 మంది వ్యక్తిగతంగా, కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు.

## ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థుల వితరణ



**సత్తుపల్లి, డిసెంబర్12:మహా:** స్థానిక శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 1972 లో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు 52 సంవత్సరాల తరవాత ఇటీవల ఆత్మీయ సమ్మేళనము నిర్వహించారు. ఆ కళాశాలకు బుధవారం రూ. 11,000 విలువగల ప్రింటర్ ను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు బొబ్బిలి ఆదాము, కొత్తూరు ప్రభాకర రావు ,కొక్కొండ చంద్రశేఖర్రావు, మస్తాన్ అలీ, మేడా కేశవరావు, సత్యనారాయణ ,రెడ్డి రఘుపతిరెడ్డి, భాస్కరరెడ్డి, పుల్లారెడ్డి, సుందరయ్య, కిశోరేకుమార్రెడ్డి పాల్గొన్నారు.

## భగవద్గీత పోటీలలో ప్రతిభ చాటిన భరత్ విద్యార్థులు




**మధిర డిసెంబర్12 మహా:** మధిర పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన భగవద్గీత పోటీలలో భరత్ టెక్నో స్కూల్ విద్యార్థులు క్విజ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులను పొందారు పాఠశాలకు చెందిన చిన్మయి ప్రథమ బహుమతి , భగవద్గీత శ్లోక పఠన పోటీలలో తృతీయ బహుమతి అన్విత సాధించారు. ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకటరెడ్డి ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా, డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి, పాషా, అజీమ్, భవాని,శశికళ పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**ఖమ్మం సిటి, డిసెంబరు 12, మహా:** తెలంగాణ సాధించిన ఉద్యమకారులందరికి ఆరు హామీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులందరికీ ఇళ్ల జాగాను ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం నగర స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ 60 ఏళ్ల ఆకాంక్ష పదహారేండ్ల నిర్మాణాత్మక పోరాటం ఆరేండ్లు వెల్లువలా అనేకమంది ఉద్యమకారులు తమ జీవితాలను ఉపాధిని ఉద్యోగాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం కోసం సబండ వర్గాలు పెద్ద ఎత్తున ఉద్యమించయాని ప్రజల ఉద్యమ ఫలితంగా ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో గత ప్రభుత్వ ఉద్యమకారులు విస్మరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు శిరోమణి మంగతాయి శోభ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## కోటి మైసమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

**కామేపల్లి:** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఖమ్మంజిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్త లింగాల గ్రామంలో గల శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయం యొక్క హుండీలను అనిల్ కుమార్ పరిశీలకులు దేవాదాయశాఖ ఖమ్మం విభాగము పర్యవేక్షణలో గురువారం కార్యనిర్వహణ అధికారి శ్రీనల్లమోతు శేషయ్య, సమక్షంలో హుండీలను విప్పి లెక్కించేలా రూ 32901 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ బడాటి వర ప్రసాద్, అర్చకులు బాచిమంచి. పుల్లయ్య, సిబ్బంది, భక్తులు యం.శ్రీనివాసరావు, గోపి, గురు,రాము, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలి



**బోనకల్, డిసెంబర్ 12, మహా:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన బేడ,బుడగ జంగాల జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ పాటి నాగరాజు డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఎస్సి ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బహిరంగ విచారణ కార్యక్రమంలో నాగరాజు పాల్గొని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ సమక్షంలో,బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు పి సహదేవరాజు, వ్యవస్థాపక అధ్యక్షులు కళ్లెం సీతయ్య ఇతర జిల్లా కమిటీ సభ్యులతో పాటు కలిసి వినతిపత్రం సమర్పించారు.

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి దుర్మరణం



**ముదిగొండ డిసెంబర్ 12(మహా న్యూస్):** మండలపరిధిలో బాణాపురం గ్రామానికి చెందిన కొత్త కల్మషరావు (40) అనే ట్రాక్టర్ ఓనర్ తన ట్రాక్టర్ను నడుపుకుంటూ గ్రామ సమీపానున్న తన మిర్చితోట దగ్గరకు కూలీలను ఎక్కించుకొని రావడానికి గురువారం వెళుతూ చల్లసముద్రం చెరువుకట్ట దిగుతుండగా ట్రాక్టరు ప్రమాదవశాత్తు అదుపు తప్పి,ట్రాక్టర్ ఇంజన్ బోల్తా పడటంతో కల్మషరావు ట్రాక్టర్ టైరు కింద పడటంతో తలకు,శరీర భాగాలలో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు.మృతుడు కల్మషరావుకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ ఓ మురళి తెలిపారు·

## పంచాయతీ ఎన్నికలకు సహకరించండి



**పాలేరు, డిసెంబర్ 12,మహా:** అతి త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్రక్రియ ప్రారంభమైందని, అందులో ముందుగా ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించామని కూసుమంచి మండల పరిషత్ అధికారి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. రాబోయే పంచాయతీ ఎన్నికలకు మండలంలో ఉన్న పార్టీ నాయకుల అందరు సహకరించాలని ఎంపీడీవో కోరారు. గురువారం కూసుమంచి మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. పోలింగ్ స్టేషన్ లో పెంపు పై చర్చించడం జరిగింది.ప్రతి పోలింగ్ స్టేషన్ లో సుమారు నాలుగు వందల నుండి అయిదు వందల లోపు ఓటర్ లు ఉండే విధంగా నిర్ణయించినారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రామచంద్రయ్య, వివిధ పార్టీ లకు సంబంధించిన ముఖ్య నాయకులు మట్టె గురవయ్య, ఎండీ హాఫీజుద్దిన్, జూకూరి గోపాలరావు, పెంద్ర అంజయ్య, ఎండీ ఆసిఫ్ పాషా, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా సీఎం కప్ క్రీడలు



**కామేపల్లి. డిసెంబర్ 12.మహా:** ప్రతిష్టాత్మకంగా నిర్వహించి క్రీడల్లో నైపుణ్యం సాధించాలనే లక్ష్యంమండల స్థాయి సీఎం కప్ క్రీడలు మూడవరోజు కామేపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ముగిశాయి గ్రామస్థాయి 35 సంవత్సరాల లోపు వారు యువత మరియు విద్యార్థులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయి ఎంపిక నిర్వహణ జరుగుతుంది ముందుగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పీసా నిబంధనకు అనుగుణంగా గ్రామస్థాయిలో చాటింపు ద్వారా లేక మైకు ద్వారా సమాచారం అందించిక్రీడల నిర్వహణ జరగాల్సి ఉంది కాని తూతూ మంత్రంగా కామేపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడల నిర్వహణ మండల పరిధిలోనిగ్రామాలలోని కేవలం విద్యార్థులతో అతి తక్కువ మంది యువతి యువకులతో ఆడించారు నామమాత్రంగా ఇలా జరగడం వల్ల గ్రామీణ స్థాయిలో యువత క్రీడా నైపుణ్యం దాగిపోయి తద్వారా ప్రభుత్వానికి కూడా ఓ మచ్చలా మండల స్థాయిలో మిగులుతుంది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రవీందర్ తాసిల్దార్ సుధాకర్ ఎంపీఓ ప్రభాకర్ రెడ్డిపాఠశాల సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్న బాబురావు

**నేలకొండపల్లి, డిసెంబర్ 12 మహా:** లైఫ్ టైం అచీవ్మెంట్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డు ను పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు అందుకున్నారు. రిహాబిలేషన్ ఆఫ్ గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ 13 వ వార్షికోత్సవం బౌద్ధక్షేత్రం వద్ద నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన పలువురు ను ఘనంగా సన్మానించారు. విద్యా సేవా, సామాజిక సేవలను గుర్తించి సొసైటీ వారు పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు ను ఘనంగా సన్మానించి అవార్డు ను అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు డీ.ఎల్.రాంబాబు, విజయ. తమలపాకుల సైదులు. పత్తిపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# చరిత్ర కోల్పోతున్న దొంతికుంట చెరువు



### రైతుల ఆవేదన

చెరువు చుట్టూ ఉన్న రైతులు మరియు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది ఎకరాలకు సాగునీటిని అందించే దొంతికుంట చెరువు బఫర్‌జోన్‌లో యథేచ్ఛగా నిర్మాణాలు జరిగిపోతున్నాయి. దీంతో చెరువులోకి నీరు చేరే దారులన్నీ మూసుకపోతున్నాయంటూ ఆయకట్టు రైతులు పలువురు ఆందోళన చెందుతున్నారు. వర్షపునీటి నిల్వల కోసం, భవిష్యత్ తరాల నీటి అవసరాల కోసం ఈ చెరువును మళ్లీ పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, చెరువును ఆక్రమించిన వారిని కఠినంగా శిక్షించాలని, చెరువు గత వైశాల్యాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**అశ్వారావుపేట, డిసెంబర్ 12, మహా:** అశ్వారావుపేట పట్టణ ప్రజల హృదయస్థానంగా వెలుగొందిన దొంతికుంట చెరువు నీటి అవసరాలను తీర్చిన ప్రధాన జలవనరుగా ఒకప్పుడు గుర్తింపు పొందింది. తాగునీరు, సాగు అవసరాలకు అనువైన ఈ చెరువు పచ్చటి వ్యవసాయానికి ప్రాణం పోశేది. కానీ ప్రస్తుతం దొంతికుంట చెరువు బఫర్‌జోన్‌లో యథేచ్ఛగా నిర్మాణాలు జరిగిపోతున్నాయి. ఆక్రమణల వల్ల పర్యావరణానికి, ప్రజల జీవనానికి తీరని నష్టం జరుగుతోంది.

### 2001లో నాటిన ఆక్రమణల విత్తనాలు

2001లో జన్మభూమి పథకం కింద అభివృద్ధి పేరిట చెరువు పూడ్చివేసి, అనుమానాస్పదంగా పలు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం ప్రారంభమైంది. అప్పటి నుండి రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల చెరువు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. 27.26 ఎకరాలుగా ఉన్న చెరువు, ప్రస్తుతం 18 ఎకరాలకే పరిమితమైందని సర్వేలు వెల్లడించాయి. చెరువును పూడ్చి వాణిజ్య సముదాయాలు, అపార్టుమెంట్ల నిర్మాణానికి అనుమతులు ఎలా వచ్చాయన్న దానిపై స్థానికులు ప్రశ్నలు వేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల వర్షాకాలంలో నీరు చెరువుకు బదులు వీధుల్లోకి ప్రవహించి ప్రజల జీవనానికి ఇబ్బందిగా మారుతుంది.

### ప్రభుత్వానికి ప్రజల హెచ్చరిక

చెరువు పునరుద్ధరణ కోసం సమర్థమైన చర్యలు చేపట్టకపోతే, ఆక్రమణలు మరింతగా విస్తరించి భవిష్యత్ తరాల అవసరాలకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. చెరువు చరిత్రను తిరిగి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దొంతికుంట చెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకుని, చెరువు పునరుద్ధరణకు ప్రభుత్వం తగు నిర్ణయాలు తీసుకుంటుందని స్థానికులు ఆశిస్తున్నారు.

## వైభవంగా తిరుపతమ్మ - గోపయ్య కళ్యాణ మహోత్సవం





**ఖమ్మం సిటీ, డిసెంబరు 12, మహా:** ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ వద్ద శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో తొలిసారిగా తిరుపతమ్మ - గోపయ్య దంపతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, పెనుగంచిప్రోలు దేవస్థానం నుంచి తిరుపతమ్మ - గోపయ్య విగ్రహాలను రథంపై ప్రత్యేక పూజలతో పురోహితుల ఆధ్వర్యంలో ఖమ్మానికి పంపించారు.గాంధీ చౌక్ సాయిబాబా మందిరం ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మండపం వద్ద విగ్రహాలకు ఘన స్వాగతం పలుకుతూ ప్రత్యేక ఊరేగింపుతో ఆలయానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆ తరువాత అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప?త్ర కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణ కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. భక్తుల భాగస్వామ్యం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తిరుపతమ్మ - గోపయ్య కళ్యాణం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక తృప్తి కలిగిందని నిర్వాహకులు తెలిపారు.

## కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

**ఖమ్మం సిటీ, డిసెంబర్ 12, మహా:** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న ధర్నాకు ప్రోగ్రెస్సివ్ డెమోక్రట్ స్టూడెంట్స్ యూనియన్ (పి.డిఎస్.యూ) సంఘీభావం తెలిపింది. పి.డిఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ, సమగ్ర శిక్షలో పనిచేసే ఉద్యోగులు కనీస వేతనం లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 20,000 మంది ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నప్పటికీ, వారి సేవలను రెగ్యులరైజ్ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఆర్థిక వెనుకబాటు దృష్ట్యా వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని పి.డిఎస్.యూ డిమాండ్ చేసింది. పి.డిఎస్.యూ నాయకులు మురళీకృష్ణ, శ్రీను, అశోక్, అనిల్ పాల్గొన్నారు.

## 300 వార్డులు...300 పోలింగ్ బూత్లు...!

**నేలకొండపల్లి, డిసెంబర్ 12 మహా:** మండలం లోని 32 గ్రామపంచాయతీలలో వార్డులు.. పోలింగ్ కేంద్రాలకు అఖిల పక్షం నాయకులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాల పై చర్చించారు. పోలింగ్ కేంద్రాలు, వార్డుల వివరాలను ఎంపీడీఓ తెలియజేశారు. మొత్తం 300 వార్డులకు గాను, 300 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలం లోని 32 గ్రామపంచాయతీలలో మొత్తం 49,919 ఓట్లు ఉన్నట్లు తెలిపారు. వారిలో పురుషులు-23,868, స్త్రీలు-26,053, ఇతరులు-1 ఓట్లు ఉన్నట్లు తెలిపారు. వీటి పై అఖిల పక్షం నాయకులు అభ్యంతరాలు తెలపకపోవటంతో ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటించారు ఈ సమావేశల ఎంపీడీఓ యం.యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక

ANN తెలుగు

# మాదకద్రవ్యాల పట్ల అవగాహన

## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్...

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, డిసెంబర్ 12, మహా :** విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు.గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మాన్పించాలన్నారు. కళాశాలో, నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాలలో డ్రగ్స్, గంజాయి వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఒత్తిడికి గురయ్యే విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు భయాన్ని పోగొట్టేందుకు , ఇతర మానసిక ఒత్తిడిలకు గురి అయ్యే విద్యార్థులకు ప్రత్యేకంగా 14416 టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టెలి మానస్ కు కాల్ చేస్తే నిపుణులైన మానసిక వైద్యులు ఉచిత కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏ ఆర్ డి.ఎస్.పి సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి మరియు స్ట్రెస్ మేనేజ్మెంట్ అధికారి ఆదిశేషు, అన్ని



ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధర్నాకు స్పందించిన తహసీల్దార్



**అశ్వారావుపేట, డిసెంబర్ 12, మహా:** నారాయణపురం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పట్టా భూమి కలిగిన రైతుల వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ నిర్ణయంతో నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఎదురుగా ఆర్ఎంబి రోడ్డుపై ధర్నా నిర్వహించిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, మా గ్రామంలో 80% రైతుల వద్ద పట్టా పాస్ పుస్తకాలు లేవు. 1/70 యాక్ట్ కారణంగా పట్టాలు పొందలేకపోయాం. మేము పండించిన ధాన్యాన్ని ఎవరూ కొనుగోలు చేయకపోతే మా పరిస్థితి ఏమవుతుంది? ప్రభుత్వమే మా గతి చూడాలి, అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు షరతులు తొలగించి, తక్షణమే అందరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండండి ఒత్తిడిని జయించండి




**భద్రాచలం డిసెంబర్ 12 (మహా):** డ్రగ్స్ కు దూరంగా ఉండండి..... అనే పోస్టర్ను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భము గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసిక బత్తిడి, మానసిక సమస్యలపై బాధపడాల్సినవసరంలేదని, వారి జ్ఞాపకశక్తి సమస్యలు, పరీక్షల భయంగాని, ఓటమి భయం గాని, ఆందోళన వంటివి మీరు ఒంటరిగా భాథ పడాల్సిన అవసరం లేదు మీ సమస్యను అర్థం చేసుకోని దాన్ను లేచి మీరు బయట పడేందుకు సహకరించే సంస్థ ఈ టెలిమానాస్ అని హెల్ప్ లైన్ నెంబరు 14416 అని తెలిపారు. అంతే కాకుండా నేటి యువత ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి మద్య పానం మొదలగు మత్తు పదార్ధాలకు బానిస అవుతున్నారని, అటువంటి వాటికి దూరంగా ఉండాలని హితవు పలికారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాలు నిర్వహించాలి



**మణుగూరు, డిసెంబర్ 12, మహా :** సిపిఐ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని. సిపిఐ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని అధికారం వున్నా లేకున్నా పేద ప్రజల పక్షాన సిపిఐ పని చేస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు. మంగళవారం శేషగిరినగర్ గ్రామంలో భూక్యా వీరు, ఆధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బి. అయోధ్య హాజరై మాట్లాడుతూ.. గాంధీ నగర్ గ్రామంలో పూర్తిగా గిరిజనులు ఎక్కువగా వున్నటువంటి ప్రాంతం, మున్సిపాలిటీ కావడం వలన వందరోజుల పని లేక మహిళలు, గ్రామ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మున్సిపాలిటీ గ్రామాల్లో పరిస్థితిలు అధ్వానంగా ఉన్నాయని సైడ్ కాలలు తీయడం లేదని రోడ్ల వెంట చెత్తాచెదారం పేరుకుపోయిందని బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి లేదని వీధి దీపాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని కొన్ని గ్రామాలను పంచాయతీగా చేయాలని మేము కూడా కోరుతున్నామన్నారు. మున్సిపాలిటీ ప్రజల బాధలను పట్టించుకునే పరిస్థితి లేదని, కేవలం బండారిగూడెం సెంటర్ వరకే పరిమితం అవుతున్నారని వారు అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన సిపిఐ పార్టీ నిరంతరం పని చేస్తుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా వాడవాడల పార్టీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి , సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి,,పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, ఏఐటియుసి అధ్యక్షులు తోట రమేష్,జక్కుల రాజబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ శేసగిరినగర్ నూతన గ్రామ కమిటీ 9 మంది తో ఎన్నిక నిర్వహించారు .

## రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడుదాం


### మల్టీ- డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్ టి.లక్ష్మీపతి గౌడ్

**మణుగూరు, డిసెంబరు 12, మహా :** మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే మల్టి డిపార్ట్మెంట్ బృందం మణుగూరు ఏరియా వ్యాప్తంగా ఈనెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమలలో భాగంగా గురువారం ఉదయం మల్టి డిపార్ట్మెంట్ బృందం తనిఖీ బృందం మణుగూరు ఏరియా ఓసీని సందర్శించి ఉద్యోగులకు, అధికారులకు మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీ- డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్ టి.లక్ష్మీపతి గౌడ్ (ఇంచార్జ్ జిఎం) మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా ఏరియాలోని మణుగూరు ఉపరితల గని నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం మీటింగ్ ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు. అలాగే ముమ్ముందు కూడా ఏరియా లక్ష్యాలను సాధించడలో తన వంతు పాత్ర పోషిస్తూ 2024-25 సంవత్సరంలో వార్షిక ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులను సమిష్టి కృషితో సాధిచాలని సూచించారు. అలాగే మార్కెట్ లో బొగ్గ అమ్మకానికి గట్టి పోటీ ఉంది కాబట్టి వినియోగదారులకు నచ్చేలా నాణ్యమైన బొగ్గు అందించేందుకు కృషి చేయాలి. ప్రస్తుత గనుల బొగ్గ నిక్షేపాలు దగ్గర పడుతున్నాయి. కొత్త గనులు రాక ఆలస్యమవుతుంది. కావున కంపెనీ లక్ష్యాలను అధిగమించాలంటే రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగే దిశగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు.

## బెల్ట్ షాపులపై హైకోర్టులో దమ్మపేట న్యాయవాది పిటిషన్

**అశ్వారావుపేట/దమ్మపేట, డిసెంబర్ 12, మహా:** బెల్ట్ షాపుల అనధికార మద్యం విక్రయాలు ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని అభ్యంతరం వ్యక్తం చేస్తూ, దమ్మపేట మండలానికి చెందిన న్యాయవాది భవాని కృష్ణ యాదవ్ తెలంగాణ హైకోర్టులో రిటు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎక్సైజ్ కమిషనర్, పోలీస్ డీజీపీ, జిల్లా ఎస్పీ, దమ్మపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, మరియు స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్‌లను ప్రతివాదులుగా చేర్చారు. పిటిషన్‌లో, గ్రామాల్లో నడుస్తున్న బెల్ట్ షాపులు ప్రజల ఆర్థిక పరిస్థితులు, ఆరోగ్యం, మరియు సామాజిక సమతౌల్యాన్ని దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. భవాని కృష్ణ యాదవ్ తన వాదనలో, బెల్ట్ షాపులు మూసివేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. వీటిని నియంత్రించేందుకు చట్టాన్ని అమలు చేయడంలో విఫలం అవుతున్నారు, అని న్యాయస్థానానికి వివరించారు.

## మంత్రి తుమ్మలను కలిసిన భూ నిర్వాసితులు



**ఖమ్మం సిటి, డిసెంబరు 12, మహా:** ఖమ్మం శివారులో నేషనల్ హైవేలో తమ భూములు కోల్పోతున్న నిర్వాసితులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. తమకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మలను కోరారు. అనంతరం వారి సమస్యను విన్న మంత్రి సమస్యను పరిష్కారించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు సూచించారు.అనంతరం భాదితులు కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కారిస్తానని కలెక్టర్ వారికి హామినివ్వడంతో శాంతించారు.